W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

2-4-2025





ఏదులాపురం
మున్సిపాలిటీ అభివృద్ధికి
రూ.90.50లక్షలు

మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు

03



# సంక్షేమ పథకాల్లో ‘సన్నబియ్యం’కీలకం

- ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- సన్న బియ్యం పంపిణీ’పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.



05

# చల్ల చల్లగా కళ్యాణం చూడొచ్చు

- వేసవి తాపం నుండి రక్షణకు స్నో ఫాగ్ ఏర్పాటు
- కళ్యాణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు భద్రాద్రి వచ్చే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటిసారిగా స్నో ఫాగ్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.



# సన్న బియ్యం పంపిణీ ఘనంగా ఆరంభం

## 748 చౌకదుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కీలక నిర్ణయాలను తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా, పేద, మధ్యతరగతి వర్గాలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పోషక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని ఏప్రిల్ 1, 2025న అధికారికంగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన ఆహార భద్రతను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని 748 చౌకదుకాణాల ద్వారా ఈ బియ్యం పంపిణీ చేయనున్నారు.

07



## రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ఖమ్మం జిల్లాలో గత ఖరీఫ్ (వానకాలం) 2024-25 సీజన్‌లో 51,312 మంది రైతుల నుండి 2,95,608 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో సన్నరకం ధాన్యం భాగంగా 2,72,674 మెట్రిక్ టన్నులు క్రయిం చగా, 47,494 మంది రైతులకు రూ.1,363.33 కోట్ల బోనస్ అందించారు.

## సీపీఎం నాయకులు అరెస్ట్ ను ఖండించిన సీపీఎం



**కూసుమంచి, ఏప్రిల్ 1, మహా:** అక్రమ అరెస్టులను ఖండించండి కూసుమంచి మండల కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ హెచ్ సి యు భూములను రక్షించాలని చెప్పి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి వెళుతున్నటువంటి వారిని ముందస్తు అరెస్టులు చేయడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వం అపజాస్వామ్య పాలన కొనసాగించడమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పడం జరిగింది ఇచ్చిన మాటను తప్పి దుర్మార్గంగా ప్రజాస్వామిక పాలన కొనసాగిస్తా ఉంది ప్రజల యొక్క కనీస సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేని విధంగా ముందస్తు అరెస్టులు చేస్తూ ఫోన్లు చేసి నాయకులను పిలిపించడం పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం అనైతిక చర్యగా భావిస్తూ ఈరోజు కూసుమంచి మండల పోలీస్ స్టేషన్లో కూసుమంచి సిపిఐ యం మండల నాయకులు మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, జగదీష్ లను అరెస్ట్ చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## 100 రోజుల గ్యారంటీ మోసం



**అశ్వారావుపేట/దమ్మపేట, ఏప్రిల్ 1, మహా:** ఎన్నికల సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీల అమలు అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ వాటిని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొంది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా, హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని భారతీయ రాష్ట్ర సమితి ఆరోపించింది. ఆసమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో గ్యారంటీ కార్డులను ప్రజలకు ఇచ్చి ఓట్లు దండుకున్నారని, ఇప్పుడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. గ్యారంటీలను అమలు చేయకుండా రైతులు, సామాన్య ప్రజలకు కష్టాలు పెడుతున్న కారణంగా తెలంగాణ ప్రజలను మోసం చేశారన్న ఆరోపణలతో దమ్మపేట పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ వినతిపత్రం అందజేయగా, మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, రావుల శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బూడే, అబ్దుల్ జిన్న, నియోజకవర్గ విభజన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, మాజీ సర్పంచ్ ఊయ్యాల చిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సన్నబియ్యం



**కూసుమంచి, ఏప్రిల్ 1, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లోక్యతండలో తెల్ల రేషన్ కార్డు ఉన్న నిరుపేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి తసిల్దార్ కరుణశ్రీ, ఆర్ ఐ జ్యోతి, సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, ఏఎంసీ చైర్మన్ వడ్తియా సేట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హాఫీజుద్దిన్, బెల్లంకొండ శరత్, లింగారెడ్డి, భీష్మాచారి, రాజు, ట్యాంకు శ్రీను లో క్యా నాయక్ లబ్ధిదారులు తండావాసులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక పాలేరు శాసనసభ్యులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యంను పేద ప్రజలకు సరఫరా చేస్తుందని అన్నారు. ఇలాంటి పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.

# సన్నబియ్యం పేదలకు వరప్రదాయం

### మండల వ్యాప్తంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు





**కూసుమంచి, ఏప్రిల్ 1, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం పలు గ్రామాల్లో సన్నబియ్యం పథకాన్ని ఆయా చౌక దుకాణాల వద్దకు వెళ్ళి లబ్ధిదారులకు బియ్యం పంపిణి చేశారు.

### ముత్యాలగూడెంలో

ముత్యాల గూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ముత్యాల గూడెం గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం ని పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు మంకెన వాసు మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పథకం పేదలకు వరమన్నారు. ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి అన్ని రేషన్ షాప్ లలో సన్నబియ్యం ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేర్పేదలకు అందిస్తున్న సన్న బియ్యం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్న బియ్యం రుచికరంగా ఉండునట్లు తెలిపారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకే ఈ సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

### నర్సింహులగూడెంలో

కూసుమంచి మండలం ప్రజాపాలన తెలంగాణ ప్రభుత్వం లో పేదవాడి ఆకలి నింపాలని సీఎం రేవంత్ రెడ్డి, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యం. మంగళవారం నర్సింహులగూడెం గ్రామంలో రేషన్ షాప్ వద్ద పేదవాడికి ఉచితంగా సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేగల మాల్సుర్, కే లింగయ్య, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, సీతారాములు, కృష్ణ, లింగేశ్వర్,నాగేశ్వరరావు, సత్యనారాయణ, వీరబాబు, వెంకట్,డిలర్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

### బోడియా తండాలో ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల నాయకులు బోడ వీరు నాయక్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం బోడియా తండా గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బోడియా తండా గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం ని పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పథకం పేదలకు వరమన్నారు. ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి అన్ని రేషన్ షాప్ లలో సన్నబియ్యం ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేర్పేదలకు అందిస్తున్న సన్న బియ్యం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్న బియ్యం రుచికరంగా ఉండునట్లు తెలిపారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకే ఈ సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## సింగరేణి చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్‌కి శైలో బంకర్ బాధితుల వినతి



**సత్తుపల్లి, ఏప్రిల్ 01: మహా:** మండల పరిధిలోని కిష్టారం,జలగం వెంగళరావు ఉపరితల గనులను సోమవారం సందర్శించిన సింగరేణి చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం (ఆర్.ఎస్.ఐ) కు శైలో బంకర్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు గత నెల 32 రోజులు నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ , బీసీ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ అంశంపై స్పందించిన బలరాం నాయక్ స్థానిక శాసన సభ్యురాలు, జిల్లా మంత్రులు సంప్రదిస్తున్నారని, త్వరలోనే తమ కాలనీలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి బాధితులను ఆదుకునే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. కదారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్ (మణి బాబు), వాడపల్లి సుందర్ రావు, పాలకుర్తి వెంకటేశ్వరరావు,వేము సందీప్, బరగడ నరేంద్ర, వాడపల్లి నాగమణి, అరుణ, కొత్త లక్ష్మి, రామాల నాగమణి, పాలకుర్తి సత్యనారాయణ,మారోజు మారేశ్వరరావు, కొక్కెర గడ్డ నగేష్ పలువురు కమిటీ సభ్యులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

ఖమ్మం, ఏప్రిల్ -01:మహా: రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు.

## ఏం ఎండలురా అబ్బాయి నిప్పుల కుంపటి అనుకో!!

సబ్బు కలం

ఎండల మంటల్లో గుండె చెదిరి గుబులు రేపుతూ
ఒళ్ళంతా చెమటలతో తడిసి ముద్దయి జీవం కోల్పోతూ
ఎండ గాలుల మధ్య లొడలొడ వాగుళ్ళ చిరాకు విసుగు
ఈ ఎండల్లో ఏమీ చేయలేని నిరాసక్తత గుండెల్ని పిండేస్తూ
మంట గాలులకు ఫ్యాన్ వేసుకుంటే అగ్గి పొగ రాజేసినట్లే
పెనం మీద తిప్పే అట్లకాడలా పగలంతా పనులు చేసుకోకుండా తిక్కరేగే తిప్పలు..
సగటు మనిషి తన రోజువారీ వ్యాపకాల లొల్లిలో తట్టుకోలేని తలామునకలవుతూ జీర్ణించుకోలేని మంట గాలులు...
బయటికెళ్తే ఎటుచూసినా నిప్పుల వాన ఒళ్ళు మంటలతో కదిలిస్తే కకావికలమైన మనస్సుతో సొళ్ళువాగుడు ఒకరినొకరు బావురుమంటూ...
కళ్ళల్లో సూదులు గుచ్చినట్లు చురుక్కుమంటూ కాళ్ళ కింద చెప్పులున్నా తీవ్రమైన ఒత్తిడికి కిర్రుమంటూ రాపిడి సెగలు...
గుండె రాయి కాదు కదా ఈ సుడిగాలుల తీవ్రమైన ఆగడు భరించడానికి డీలాపడిపోతూ కాసేపు కూర్చుందామంటే నీడనిచ్చే చెట్లూ లేవు చోటు లేదు...
అగ్గి మీద గుగ్గిలం అయిపోయి ఇంట్లో వాళ్లపై అరిస్తే చాలుచాల్లే మీకేమైనా పిచ్చిపట్టిందా ఏం ఈ ఎండలకు ఇంట్లోనే ఉండండి బయటకు వెళ్ళకండి ఎండలేలావున్నాయి...



సబ్బు నాగయ్య ప్రజా కవి
9573996828
రాజుపేట

## ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

### మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు



ఖమ్మం - మహా: ఏదులాపురం మున్సిపాలిటీ: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.

## భద్రాచలంలో హీరో రోషన్ సందడి

మహా భద్రాచలం: భద్రాచలం లో కోర్ట్ సినిమా హీరో రోషన్ సంధడి చేసారు..తన స్వస్థలం భద్రాచలం కావటంతో తనకి అత్యంత ఆప్తులు ,తనకి డ్యాన్స్ లో ఓనమాలు నేర్పించిన సినిమా కొరియోగ్రాఫర్ రాజేష్ తమ్మళ్ల కుటుంబాన్ని కలిసి చిన్ననాటి స్మృతులను నెమరువేసుకున్నాడు. ఈ సందర్భంగా రాజేష్ దంపతులు హీరో రోషన్ ని అభినందిస్తు జ్ఞాపికనిఅందజేసారు. తన బంధువులను,ఫ్రెండ్స్ ని కలిసి అంధరిని ఆప్యాయంగా పలకరిస్తు సినిమా సక్సెస్ కి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసాడు.



## సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్




మహా భద్రాచలం: సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని ఆందోళన రోజు రోజుకు ఉద్భృతం కావడంతో సిపిఎం, ఎస్ ఎఫ్ ఐ నాయకులను భద్రాచలం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, ప్రజా పాలనలో ప్రశ్నించేవారిని అరెస్ట్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అధికార బలంతో ప్రభుత్వ ఆస్తిని అమ్మలేరని, సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకుంటామని అన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు

మహా భద్రాచలం: ప్రజలకు మాయమాటలు చెప్పి. గ్యారంటీలు ఇచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సీఎల్పీ లీడర్ గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి 15 నెలల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని, ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని భద్రాచలం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.

FOLLOW: @ANNTELUGU
2-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# శ్రీరామనవమి తిరుకల్యాణంకి బియ్యం వితరణ



**మహా భద్రాచలం:** ఏప్రిల్6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి తిరు కళ్యాణము నకు వచ్చే భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారు 20 బస్తాలు బియ్యం(500 కేజీలు ) భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్నా కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన తహసిల్దార్



**బోనకల్,మహా:** మండల వ్యాప్తంగా తెలంగాణా ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు.మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ముష్టికుంట్ల,చిన్నబీరవల్లి గ్రామాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు,దీంతో మండల కేంద్రంలో గల 22గ్రామాల్లో 26రేషన్ షాపుల్లో సన్నబియ్యం సంబరాల వాతావరణం నెలకొంది.ఇవాళ ఉదయం 10 నుంచే రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు.రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నారు.పేదలందరూ తినే విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణా ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పలువురు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు మైథిలి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వట్టికుంట రామక్రిష్ణ,వంగాల రామారావు,ఆత్మా కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు,మాజీ సర్పంచ్లు భూక్యా సైదా నాయక్,రవి,మాజీ వైస్ ఎంపీపీ రమేష్ ఆయా గ్రామాల డీలర్లు ఉన్నారు.

# అమ్మ కోరిక నెరవేర్చిన ప్రమోద్ సాయి




**సత్తుపల్లి - మహా:** అమ్మకు తన కొడుకు సివిల్ సర్వెంట్ కావాలని కోరిక. గ్రూప్1 సాధించి అమ్మ కోరిక నెరవే ర్చాడు కొడుకు .సత్తుపల్లి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థి తాటి ప్రమోద్ సాయి గ్రూప్-1పోస్ట్ సాధించాడు. మండల పరిధిలో గల కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న తాటి సుదర్శనమ్మ పెద్ద కుమారుడే ప్రమోద్ సాయి.రెండో కుమారుడు ప్రదీప్ చంద్ర.వీరి స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని తాటి సుబ్బన్న గూడెం అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు సోదరి కుమారుడే ప్రమోద్ చంద్ర ప్రమోద్ సాయి. సత్తుపల్లి లోని వి.వి. విద్యాలయంలో ప్రాథమిక విద్య పూర్తి చేశారు . ఇంజనీరింగ్ విద్య హైదరాబాదు వి.యన్.ఆర్.విజ్ఞాన జ్యోతిలో పూర్తి చేసారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 మహా :** సన్న బియ్యం పథకం పేదలకు వరంలాంటిందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని పలు గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకం ను ప్రారంభించారు. తొలుత సీఎం చిత్ర పటంతో పాటు మంత్రులు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఆయా గ్రామాలలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి, నాయకులు రమేష్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతులు అంజిని, కడియాల నరేష్, ధీరావత్ .రాధాకృష్ణమూర్తి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పాలనా శూన్యత

- నిధుల కొరతతో సంక్షోభ స్థితి
- ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ వ్యూహం
- గ్రామాల్లో రాజకీయ పక్షాల వ్యూహాలు
- నిర్వహణకు సిద్ధమైన యంత్రాంగం

**ఖమ్మం - మహా:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సమయం ఆసన్నమైంది. గ్రామీణ పాలనా శూన్యత, నిధుల కొరత, అభివృద్ధి కార్యక్రమాల నిలిచిపోవడం వంటి సమస్యలతో గ్రామ పంచాయతీలలో ప్రజల అసంతృప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను త్వరగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. అయితే బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించగా, కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామీణ రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారుతున్న ఈ సమయంలో, అధికార పార్టీల వ్యూహాలు, ప్రజాభిప్రాయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు కీలకంగా మారాయి. గత సంవత్సరం ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీల పాలక మండళ్ల గడువు ముగిసినప్పటి నుంచి పాలనలో శూన్యత ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలను నిలిపివేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, గ్రామాల్లో పారిశుధ్యం వంటి ముఖ్య సమస్యలు పెరిగిపోయాయి. పంచాయతీలకు నిధులు అందకపోవడం ప్రజలకు నేరుగా ప్రభావం చూపుతుండగా, పాలకులు మాత్రం కాలయాపన చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లాలో మొత్తం 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఓటర్ల సంఖ్య 8,64,702 కాగా, వీరిలో పురుషులు 4,18,151, మహిళలు 4,46,527, థర్డ్ జెండర్లు 24 మంది ఉన్నారు. మొత్తం 5,438 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయను న్నారు. ఎన్నికలు మూడు దశల్లో నిర్వహిం చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ అంశాన్ని ప్రధాన అస్త్రంగా మార్చుకొని గ్రామ స్థాయిలో బలమైన ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. బీజేపీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కసరత్తు చేస్తోంది. గ్రామీణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్న ప్రచారంతో బలపడాలని చూస్తోంది.బీఆర్ఎస్: గ్రామ స్థాయిలో తిరిగి బలం సంపాదించేందుకు మునుపటి పాలనా అనుభవాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రచారం చేపట్టనుంది.

## గ్రామస్థాయిలో అభివృద్ధి పరంగా ప్రజాభిప్రాయ పరిశీలన

గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడటంతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, పారిశుధ్యం వంటి ప్రాథమిక అవసరాలు నెమ్మదిగా తీవ్ర సమస్యలుగా మారుతున్నాయి. ఎన్నికల ద్వారా గ్రామ పంచాయతీలకు పాలన అందుబాటులోకి వస్తే సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఓటర్ల జాబితా సిద్ధమవ్వడంతో పాటు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉంది.

## రాజకీయ భీకర పోరు

ఈ ఎన్నికలు పార్టీల భవిష్యత్తును ప్రభావితం చేసేలా మారబోతున్నాయి. గ్రామస్థాయిలో ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు వ్యూహాలను మార్చుకుంటూ ప్రచారాన్ని ముం దుకు తీసుకెళ్తున్నాయి. గ్రామ పంచా యతీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ సమీక రణాలను మరింత మార్చే అవకాశముంది. ప్రజలు ఎటువైపు మొగ్గుచూపుతారన్నది త్వరలోనే స్పష్టమవనుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వ వ్యూహం

గ్రామీణ అభివృద్ధిని పునరుద్ధరించేందుకు పంచాయతీ ఎన్నికలు అత్యవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడానికి ముందుగా పార్లమెంటులో బిల్లును ఆమోదింపజేయాలనే దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే యత్నాలు ముమ్మరమయ్యాయి. ఏప్రిల్-మేలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తే బిల్లు ఆమోదం కోసం వేచిచూడాలని, లేదంటే జూన్‌లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేరుగా 42% సీట్లు కేటాయించి ఎన్నికలకు వెళ్లాలని వ్యూహం రచించబడింది.

# చల్ల చల్లగా... కళ్యాణం చూడొచ్చు

## వేసవి తాపం నుండి రక్షణకు స్నో ఫాగ్ ఏర్పాటు

## కళ్యాణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**మహా భద్రాచలం:** శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు భద్రాద్రి వచ్చే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటిసారిగా స్నో ఫాగ్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని స్వామి వారి కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణం ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన పరిశీలించారు. వివిఐపీలు, వీఐపీలు మరియు భక్తులు కూర్చొని స్వామి వారి కళ్యాణం అందరికీ కనిపించేలా సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు. వి వి ఐ పి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియంలోని సౌకర్యాలు ఈనెల 5వ తారీఖు వరకు పూర్తి పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భక్తులకు మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం



చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, భద్రాచలం పట్టణంలో మరియు గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళ్లు నిర్మాణం చేపట్టామని అన్నారు. అనంతరం శ్రీరామ నవమి నాడు ప్రారంభించే గిరిజన మ్యూజియం ను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నవమి ఏర్పాట్లు పరిశీలించిన ఎండోమెంట్ కమిషనర్

ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ భద్రాచలంలో ఈ నెల 6,7 న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లు పరిశీలించారు. మిథలా స్టేడియంతో పాటు తలంబ్రాలు ప్యాకింగ్, ప్రసాదాల తయారీ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## కారేపల్లిలో సీపీఐ(ఎం) నాయకుల అరెస్టు



**కారేపల్లి, మహా:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల విక్రయాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన ధర్నా భగ్నం చేయటానికి ప్రభుత్వం కారేపల్లి మండలంలోని సీపీఐ(ఎం) నాయకులను మంగళవారం తెల్లవారుజామునే అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తీసుకవచ్చింది. హైదరబాద్ తరలిపోకుండా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు బానోత్ బన్సీలాల్, తలారి దేవప్రకాష్, ముక్కా సీతారాములు, తేజావత్ చందర్‌లను స్టేషన్‌లో నిర్భందించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్శిటీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని అమ్మకానికి పెట్టిందన్నారు. యూనివర్శీటీ కి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టటాన్ని నిరసిస్తూ విద్యార్ధి సంఘాలు చేస్తున్న పోరాటాని సీపీఐ(ఎం) సంఘీభావం ధర్నా పూనుకొగా దానిని నిరంకుశంగా అణిచివేసే చర్యలను పోలీసులను ఉపయోగించి చేస్తుందని విమర్శించారు. ఉమావతి, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, గాసరి మల్లయ్య, కేసగాని ఉపేందర్, అజ్మీర శోభన్, వల్లభినేని మురళి, రవి, పండుగ కొండయ్య, ఎండీ.ఇస్మాయిల్, కొత్తూరి రామారావు, కృష్ణలు ఖండిరచారు.

## మనమంతా ఐక్యంగా ఉండాలి పడిశాల శేషయ్య



**కూసుమంచి, ఏప్రిల్ 1, మహా:** సీఐటీయూ అనుబంధం భవన నిర్మాణం కార్మిక సంఘం ( సి డబ్ల్యూ ఎఫ్ ఐ )ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో ప్రపంచం కార్మికుల దినోత్సవం అయిన మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షులు పడిశాల శేషయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడుతూ... ప్రతీ కార్మికున్ని కలిసి మన సంఘం లక్ష్యాలు, విధి విధానలు వివరించి మన సంఘంలో భవన నిర్మాణం కార్మికులకు సభ్యత్వం కల్పించి,సంఘాన్ని భాలోపేతం చేయాలని కోరారు. అదే విధంగా ఈ నెలలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.... సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పాడిశాల శేషయ్య, కార్యదర్శి భూక్యా హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోశం నాగార్జున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాంబాబు



**మధిర ఏప్రిల్ 1 మహా:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు మంగళవారం వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న జిలుగుమాడు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి దోర్నాల కొండలరావు కుమార్తె రేచల్, కిరణ్ ల వివాహ వేడుకకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్థానిక కార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు నూతన వధూవరుల కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి ఆయోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు

## సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**తిరుమలాయపాలెం, మహా న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం తిరుమలాయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట జల్లేపల్లి గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.

## పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం



**చింతకాని,ఏప్రిల్ 1(మహా):** మండల పరిధిలోని చిన్న మండవ, పాతర్లపాడు ,రేపల్లెవాడ గ్రామంలో..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చింతకాని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సన్న బియ్యాన్ని రీసైకిల్ చేయకుండా భోజనం చేయాలి పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం ఎంత ఖర్చైనా కూడా లెక్కచేయకుండా సన్న బియ్యం అందిస్తుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని పేర్కొన్నారు.

## చోరీ నిందుతుడుకు రిమాండ్



**ఖమ్మం - మహా:** ఇంటి దొంగతనాలు, బైక్ దొంగతనాలు చేస్తూ నేరాల బాట పట్టిన భద్రాచలం ప్రాంతానికి చెందిన అలవాటు పడిన నిందుతుడు కోడి శేఖర్ఏ జంపన్న ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిట్లు ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచాక్షరీ కాలనీ,వెలుగుమట్ల ప్రాంతంలో నిందుతుడు వున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. విచారణలో నగరంలోని ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ల పరిధిలో మరో నిందుతుడితో కలసి తొమ్మిది దొంగతనాలు పాల్పడినట్లు నిందుతుడు తెలిపినట్లు వివరించారు. నిందుతుడు నుంచి 10 గ్రాముల బంగారు ఆభరణం, 04 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందుతుడు పరారీ వున్నట్లు తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడం కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ హరికృష్ణ, బోరయ్య లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టౌన్ ఏసీపీ రమణమూర్తి అభినందించారు.

## నివాళులర్పించిన మాజీ జడ్పీటిసి బానోతు కొండ



**బోనకల్, మహా:** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన తండ్రి కొడుకుల మృతదేహాలకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ.... రంజాన్ పండుగ అంటే ముస్లిమ్స్ కు ఎంతో పవిత్రమైన పర్వదినం అని అలాంటి పర్వదినం రోజున ఒకే కుటుంబంలో తండ్రి పటాన్ యూసుఫ్ ఖాన్, కుమారుడు పఠాన్ కరిముల్లా ఖాన్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందటం ఆ కుటుంబానికి తీరనిలోటని ఒకే కుటుంబంలో ఒకేసారి ఇద్దరు చనిపోతే ఆ కుటుంబంలో ఎంత విషాదం ఉంటుంధో ఆ బాధను ఎవరు తీర్చలేరని , చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి



**నెలకొండపల్లి, ఏప్రిల్ 1మహా :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం విక్రయించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ప్రభుత్వం విద్యార్థులను అక్రమ అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం సిపిఐ(ఎం) నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, బొడ్డు మధు ఉన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ పరామర్శించిన సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రం



**బోనకల్, మహా:** మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సత్తుపల్లి వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.కారులో ప్రయాణిస్తున్న నాగభూషణం మరియు అతని భార్యకు స్వల్పగాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, మంగళవారం నాగభూషణం ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు



**మధిర ఏప్రిల్ 1 మహా:** అక్రమ అరెస్టులతో పోరాటాలను ఉద్యమాలను ఆపలేరని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు ప్రభుత్వాన్ని విమర్శించారు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలి ప్రభుత్వ భూములను కాపాడాలని ఇట్లాంటి భూములను ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకొని ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించాలి తప్ప, ప్రభుత్వం వాటి నీ అలవా సలవాలగా అమ్ముకోవటం మానేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇట్లాంటి వేలం పాటలను ఆపడం కోసం పోరాటాలను నిర్వహించే నాయకులను , నిర్బంధాల ద్వారా ఆపలేరని,ఎప్పటికైనా యూనివర్సిటీ భూములను అమ్మటాని మానుకోవాలని డిమాండ్ చేసారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులను అరెస్టు చేసి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించినవారిలో మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామ నరసయ్య, వడ్రాణపు మధు నాయకులను తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం కీలకం

ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం

అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పథకం కొనసాగించాలి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

పభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమే..

సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాథ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి



**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చెర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్, పబ్లిక్ హెల్త్, భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రిడ్ అధికారులతో మంగళవారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న మంచినీటి పథకాలు, బోర్లు, పైప్ లైన్లను తక్షణమే పూర్తి చేసి ప్రజలు అందుబాటులోకి తేవాలని, మరమ్మతులకు గురైన బోర్లు, పైప్ లైన్లను, మంచినీటి ట్యాంకులకు తక్షణమే మరమత్తులు చేయాలనీ ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా అధికారులు స్పందించి పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య పరిస్కారానికి కావాల్సిన నిధులు కేటాయించే విషయంలో తొలి ప్రాధాన్యత ఇస్తానని, ఎన్ని నిధులైనా కేటాయించేందుకు వెనుకాడేది లేదన్నారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డ్ ఈ సాయి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్ డీ ఈ శివయ్య, మున్సిపల్ డి ఈ రవి కుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, ఏప్రిల్ -01, మహా:** అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తు దారులతో అదనపు కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ, రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పెంచిందని, అర్హులైన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సన్న బియ్యం పంపిణీ ఘనంగా ఆరంభం

748 చౌకదుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ

ఖమ్మం, సత్తుపల్లి, వైరా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు చేతుల మీదుగా ప్రారంభం

పోర్టబిలిటీ ద్వారా ఏ చౌకదుకాణం నుండైనా లభ్యం

2024-25 ఖరీఫ్ సీజన్‌లో 2.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రైతులకు రూ.1,363 కోట్ల బోనస్ చెల్లింపు

సామాజిక సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ముందడుగు



### రైతుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి

ఖమ్మం జిల్లాలో గత ఖరీఫ్ (వానకాలం) 2024-25 సీజన్‌లో 51,312 మంది రైతుల నుండి 2,95,608 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో సన్నరకం ధాన్యం భాగంగా 2,72,674 మెట్రిక్ టన్నులు క్రయించగా, 47,494 మంది రైతులకు రూ.1,363.33 కోట్ల బోనస్ అందించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మద్దతు ధరతో పాటు అదనపు ప్రోత్సాహక బోనస్‌ను అందజేయడం గమనార్హం.

### ప్రభుత్వ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ

తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతున్నాయి. ముఖ్యంగా, పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ తరహా పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ పోషకాహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కీలక నిర్ణయాలను తీసుకుంటూ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా, పేద, మధ్యతరగతి వర్గాలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా పోషక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని ఏప్రిల్ 1, 2025న అధికారికంగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన ఆహార భద్రతను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని 748 చౌకదుకాణాల ద్వారా ఈ బియ్యం పంపిణీ చేయనున్నారు.

### సన్న బియ్యం పథకం ప్రారంభం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పోషక విలువలు కలిగిన సన్న బియ్యం పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ చర్చి కాంపౌండ్‌లోని చౌకదుకాణంలో, సత్తుపల్లి శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో, వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఏన్కూర్ మండలం తిమ్మారావుపేట గ్రామంలో, సింగరేణి మండలం భ్యాగ్యనగర్ తండ గ్రామంలో లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రాంతీయ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమంపై ఎంతగానో దృష్టి సారించి ఈ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### పోర్టబిలిటీ ద్వారా సౌలభ్యం

ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఏ చౌకదుకాణం నుండైనా పోర్టబిలిటీ విధానం ద్వారా తమకు కావాల్సిన సన్న బియ్యాన్ని పొందవచ్చు. ఇది ప్రజలకు మరింత సౌలభ్యం కలిగిస్తుందని అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా, నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ ఈ సౌకర్యం అందుబాటులో ఉంచబడింది.

## రైతు కృష్ణ కుటుంబానికి రూ. 10లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి



**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** గత రెండు రోజుల క్రితం మరణించిన రైతు కృష్ణ కుటుంబానికి, భారతి విత్తన కంపెనీ రూ. 10లక్షల ఎక్స్గ్రేషియ చెల్లించాలని, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం జూలూరుపాడు మండలంలోని వినోభానగర్ గ్రామాన్ని, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావుతో కలిసి సందర్శించి మృతి చెందిన గిరిజన రైతు జర్పుల కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. భార్య రాజ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలను ఆయన ఓదార్చారు. రైతు మృతి చెందడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సమగ్ర విత్తనపు చట్టాన్ని తీసుకురావాలని రైతుసంఘాలు, రాజకీయ పార్టీలు ఎన్నో ఏళ్లగా పోరాటాలు – నిర్వహిస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం దాన్ని అమలుచేయకపోవటంతో, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని ఎన్ వి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబురావు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలు వద్దిరాజు, రాంమోహన్ నాయుడుతో భేటీ



**ఖమ్మం - మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానశ్రయాల ఏర్పాటుపై చర్చించారు.మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు.

## గ్రూప్ వన్ ర్యాంకర్‌కు ఘన సన్మానం

**వైరా - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మం పురం గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వర్లు, కవిత కుమార్తె సంగేపు లక్ష్మి గ్రూప్ వన్ ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి 129 వ ర్యాంకును సాధించింది. మల్టీ జోన్ వన్ లో 69వ ర్యాంకును సాధించింది .ఈ సందర్భంగా స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంమ్మిక రామారావు, చుండూరు రవి, దురుపల్లి శీను, కోటూరి వెంకటేశ్వర్లు, దురిశెట్టి గోవిందరావు, సంగేపు పెద్ద నరసింహారావు, వెలనాటి నాగరాజ్ తదితరులు లక్ష్మీని ఘనంగా సన్మానించారు.



## హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలి

**ఖమ్మం, ఏప్రిల్ 01, మహా:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేయడం అరెస్టులు చేయడాన్ని కేవీపీఎస్ తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు కానీ నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను తగులబెట్టి గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు.

## గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన తల్లాడ ముస్లిం మత పెద్దలు..



**తల్లాడ, ఏప్రిల్, 1( మహా):** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. మంగళవారం ఉద్యోగం సాధించిన సుస్మితాను తల్లాడ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్, సదర్ షేక్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్ శాలువాలతో సన్మానించి సత్కరించారు. ముస్లిం సోదరులకు ఆమె అనేక కార్యక్రమాలు చేపట్టారు. తన తండ్రి గోపిశెట్టి వెంకటేశ్వర్లు సహకారంతో ముస్లిం సోదరుల పండుగల నేపథ్యంలో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు వారు ఆర్థిక సాయం అందించి చేదుడువాదోడుగా ఉండేవారు. సుస్మితకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారందరూ కలిసి ఆమెకు మర్యాదపూర్వకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజిద్ మౌళి సాబ్, నారాయణపురం సదర్ కమల్, కాజామియా, డాక్టర్ సైదా, కాసిం, ఎండి యాకూబ్, నన్నేసా, బడే మియా చాంద్ పాషా , జానీ,బాజీ నజీర్, షరీఫ్ పాషా, అక్బర్, అహ్మద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గ్రూపు1 ఉద్యోగం సాధించిన రాహుల్, సుస్మితాలను సన్మానించిన బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు..



**తల్లాడ, ఏప్రిల్, 1( మహా):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన తల్లాడకు చెందిన వారిని తల్లాడ మండల బీజేపీ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపిశెట్టి సుస్మిత, చింతా రాహుల్ ను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా నాగులు మాట్లాడుతూ కృషి, పట్టుదల, కఠోరశ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యోగాల్లో కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చిన వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, ఉద్దగిరి రామారావు, గొల్లమందల నరేష్, చౌడ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల నాగిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు ఫణంగా పోరాడిన యోధుడు నాను




**కారేపల్లి, మహా:** పేదలపై పెత్తందారుల దాడులు, పైరవీకారుల అగడాలకు వ్యతిరేకంగా ప్రాణాలు ఫణంగా పెట్టిన పోరాడిన యోధుడు అమరజీవి మాలోత్ నాను అని కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. మంగళవారం చీమలపాడులో మాలోత్ నాను 47వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాను చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ పెత్తదారుల దాష్టికాన్ని ఎదురిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నాడని ఆక్కసుతో పెత్తదారుల చేతిలో హత్యకావించబడ్డారని తెలిపారు. నాను కుటుంబం పేదల అండగా ఉండే ఎర్రజెండాను నమ్ముకోని కొనసాగటం అభినందనీయమన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమగండ్ల రవి, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు,ఎరిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, వాంకుడోత్ రామకోటి, నాను కుమారులు హనుమ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సద్గురు ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం

**కారేపల్లి, మహా:** శ్రీ సద్గురు ఫౌండేషన్, పెద్దమ్మతల్లి సత్సంగం ఆధ్వర్యంలో కారేపల్లి లోని బస్టాండ్ సెంటర్లో మంగళవారం ప్రారంభించారు. సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీరభద్రం ఆదేశాల మేరకు కారేపల్లిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి కొప్పురావూరి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురుభక్తులు కావాలని, గురు బోధనలతో జీవన విధానం మెరుగుగా సాగుతుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరపు సాయి భరత్, ఎర్ర నరసింహారావు, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఆమంచి బిక్షపతి, చౌడవరపు రమేష్, వడ్డే సాయికిరణ్, సురేష్ బూబ్, మైలవరపు లావణ్య పాల్గొన్నారు.

# గొర్రెలను గుంజిన బ్యాంకు!

- అప్ప కట్టలేదని... జీవనాధారాన్ని ఎత్తుకెళ్లిన డీసీసీబీ
- రుణానికి బదులుగా గొర్రెల స్వాధీనం - కూసుమంచిలో కలకలం
- పేదవాడి పశువులపైనా బ్యాంకుల దౌర్జన్యం!
- ఒక్క అప్పకి ఇంటిపై దాడి - గొర్రెలను లాక్కొన్న బ్యాంకు
- కర్ఫ్యూకీ సమానంగా డీసీసీబీ వేధింపులు!
- లక్షల ఎగవేతకీ మాఫీ... పేదోడికి గొర్రెల మాఫీ కూడా లేదు!
- రుణగ్రహీతనుంచి డబ్బు కాకపోతే గొర్రెలను లాక్కున్న బ్యాంకు
- ఇంట్లో పడి గొర్రెలను లాక్కొన్న డీసీసీబీ - మండలంలో తీవ్ర ఆగ్రహం



**ఖమ్మం – మహా:** పేదరికం కన్నీళ్లకు అధికారం లేదు. దుస్థితికి గుణపాఠం ఉండదు. కానీ ఆత్మగౌరవం ఉన్న దరిద్రుడు మాత్రం, ఎప్పటికీ తన వెన్నెముక నెమరువేయడు. జీవితాన్ని గెలవాలనే తపనతో కష్టపడతాడు. అతనికి భరోసా కావాలి. సహాయం అందాలి. కానీ ఈ సమాజం అతనికి తలస్నానం కాకుండా తలకొరివి పెడుతోంది. అది కూడా మన వ్యవస్థగా నిలిచిన బ్యాంకుల చేతిలోనే. కూసుమంచి మండలంలో జరిగిన ఈ ఘటన మానవత్వానికి ఒక అద్దంపట్టినట్లుగా మారింది. డీసీసీబీ బ్యాంకు మేనేజర్, రుణగ్రహితుడిని ఒక్క క్షణం కూడా వినిపించుకోకుండా, అతని జీవితోపాధిని లాక్కోవడం ఎంత గుండెతనికైన అంశమో..! లక్షలాది రూపాయల రుణాలు తీసుకుని ఎగవేసినవారిని వదిలిపెట్టే బ్యాంకింగ్ వ్యవస్థ.. ఒక నిరుపేద గిరిజన యువకుడిపై మాత్రం ఇంత ప్రతాపం ప్రదర్శించడమా? మనిషికి కష్టకాలంలో నిలిచిన సహాయక హస్తం ఈరోజు అతని గొర్రెలను లాక్కునే రాక్షసహస్తంగా మారిందా?

### పేదవాడి జీవనాధారంపై దౌర్జన్యం

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి డీసీసీబీ బ్యాంకులో గోరిలపాడు తండాకు చెందిన బానోత్ లింగా అనే గిరిజన యువకుడు రూ. 50,000 ముద్ర లోన్ తీసుకున్నాడు. అతని జీవనం ఎంతో నష్టనష్టాల మధ్య సాగేది. గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందిస్తూ చిన్న ఉపాధి పొందే వాడు. కానీ ఇంట్లో పెద్దవారి ఆరోగ్య సమస్యలతో ఆరు నెలలుగా ఈఎంఐ కట్టలేకపోయాడు. ఆయనను కనీసం వినకుండానే, ఒక్క రోజు ముందుగా నోటీసు ఇవ్వకుండానే సోమవారం ఉదయం బ్యాంకు మేనేజర్ తన సిబ్బందితో అతని ఇంటికి వెళ్లారు. అప్పును తక్షణమే కట్టాలని, లేదంటే అతని ఆస్తిని స్వాధీనం చేసుకుంటామని బెదిరించారు. మనిషి మాట వింటే, కరుణిస్తే.. మనసున్న మనిషిగా ఉంటారు. కానీ ఈ బ్యాంకు సిబ్బంది ఆత్మను కోల్పోయిన యంత్రాల్లా వ్యవహరించారు. లింగాకు మరో అవకాశం ఇవ్వాలని గ్రామ పెద్దలు వేడుకున్నా.. కనికరించలేదు. అంతే.. ఏ ఒక్కరు అడ్డుకోవకుండా, నిశ్చయించినట్లు అతని మూడు గొర్రెలను ఆటోలో ఎక్కించుకొని వెళ్లిపోయారు. తండా మొత్తం చూసింది. అతని కన్నీళ్లు ఎవరూ తుడవలేదు. ఒక వేళ బానోత్ లింగా పెద్దవ్యాపారి అయితే? అతను రాజకీయ నాయకుడైతే? అతని రుణాన్ని బ్యాంకు మాఫీ చేసేది కాదా? దేశంలో వేల కోట్ల రుణాలు తీసుకుని ఎగవేసినవారిని వదిలేసే బ్యాంకులు, చిన్న వ్యాపారుల దగ్గరికి మాత్రం సిబ్బందిని పంపించి ఇలా దౌర్జన్యం చేయడమేనా? ఇది బ్యాంకింగ్ వ్యవస్థలో న్యాయం అంటే.. సామాన్యుడికి న్యాయం ఎప్పటికీ దక్కదనే సంగతి స్పష్టంగా అర్థమవుతుంది.





### పట్టుదలతో న్యాయం తెచ్చుకున్న బాధితుడు

తన గొర్రెల కోసం లింగాను వెనుకాడే మనిషి కాదు. తన పరువు, తన కుటుంబం బతికే మార్గం అన్నీ అటకెక్కించినా.. అతను పోరాడాడు. తండా పెద్దలను తీసుకుని బ్యాంకు మేనేజర్‌ను కలిశాడు. ఎంత బ్రతిమాలిన తర్వాతనే రూ. 10,000 కట్టి తన గొర్రెలను తిరిగి తెచ్చుకున్నాడు. కానీ గట్టి గుండె ఉన్న అతను ఆగలేదు. 'నా పరువు తీశారు. నా జీవనాధారాన్ని కాపాడలేను. నా కుటుంబానికి అవమానం తెచ్చారు. నేను చట్టపరంగా పోరాడుతాను' అని ఆవేదన వ్యక్తం చేశాడు.

### ప్రభుత్వం స్పందించాలి సామాన్యుడికి న్యాయం కావాలి

ఈ ఘటన ద్వారా బ్యాంకుల దుర్మార్గాలు మరింత బహిర్గతమయ్యాయి. చిన్న రుణదారుల పట్ల అన్యాయం ఏ మాత్రం మినహాయింపు లేకుండా కొనసాగుతోంది. బ్యాంకులు సామాన్య ప్రజలకు సాయం చేయడానికి, వారు అభివృద్ధి చెందడానికి ఏర్పడతాయి. కానీ, ఇప్పుడు అవే ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వమే స్పందించి, బాధితుడికి న్యాయం చేయాలి. లింగా వంటి నిరుపేదలకు బ్యాంకులు చేయూత ఇవ్వాలి. బ్యాంకుల తీరును నియంత్రించేలా చట్టాలను కఠినతరం చేయాలి. ఎందుకంటే.. నిధులు పోయినవాడు మళ్లీ సంపాదించుకోవచ్చు. కానీ ఒకసారి మనసును నొప్పించిన వెంటనే.. ఆ వ్యక్తి ఆ వ్యవస్థను ఎప్పటికీ నమ్మడు.

# ఆర్థికభారమైన సంక్షేమాన్ని విడేది లేదు

**కారేపల్లి, మహా:** పేదలకు సన్నబియ్యం పంపిణి ప్రభుత్వం ఇచ్చిన వరమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం పంపిణిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినఅప్పులతో ఆర్థిక ఇబ్బందులు పడితున్నా, సంక్షేమపథకాలు ప్రభుత్వానికి భారమేన ప్రజాసంక్షేమాన్ని విడేది లేదన్నారు. ప్రజలకు ఆర్థిభారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను పెంచటమే సన్నబియ్యం పంపిణి ప్రధాన ఉద్దేశమన్నారు. పేదలు పోషకాహారం అందించాలా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణిని చేపట్టిందన్నారు. నాణ్యమైన బియ్యం పంపిణిలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పంపిణి సాగాలని కోరారు.

